
సాక్షి
తూర్పుగోదావరి
శుక్రవారం । 15 । నవంబర్ । 2024



దేవస్థాన భోజనంబు

8లో

దేవస్థాన భోజనం భక్తులకు మహా ప్రసాదం అయ్యింది.. ఇందులో అంతర్వేది లక్ష్మీనృసింహుని దేవస్థానం అరుదైన ఖ్యాతిని సొంతం చేసుకుంది.



17 వేల క్యూసెక్కుల విడుదల

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గురువారం 17,382 క్యూసెక్కులను సముద్రంలోకి విడుదల చేశారు. బ్యారేజీ వద్ద నీటి మట్టం 10.90 అడుగులకు చేరింది.

విఘ్నేశ్వరుని ఆదాయం రూ.1,91,725



అయినవిల్లి: అయినవిల్లి విఘ్నేశ్వరస్వామికి గురువారం ఒక్క రోజు రూ.1,91,725 ఆదాయం లభించినట్లు ఆలయ ఈఓ, అసిస్టెంట్ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. అన్నదాన విరాళాల ద్వారా రూ.77,030 వచ్చినట్టు తెలిపారు.

న్యూస్‌రీల్

ముంబయి, ఢిల్లీకి ఎయిర్‌బస్‌లు

మధురపూడి: రాజమహేంద్రవరం విమానాశ్రయం నుంచి ముంబయి, ఢిల్లీకి విమాన సేవలు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి ప్రారంభమవుతాయని ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఎస్.జ్ఞానేశ్వరరావు గురువారం ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ ఒకటో తేదీన 6ఇ 582 విమాన సర్వీసు ముంబయి నుంచి 16–50 గంటలకు బయలుదేరి, రాజమహేంద్రవరం విమానాశ్రయానికి 18–45 గంటలకు చేరుతుందన్నారు. 6ఇ 583 విమాన సర్వీసు రాత్రి 19–15 గంటలకు రాజమహేంద్రవరం నుంచి ముంబయికి బయలుదేరి 21–05 గంటలకు చేరుతుందన్నారు. డిసెంబర్ 12 తేదీన 6ఇ364 విమాన సర్వీసు ఢిల్లీ నుంచి 7–30 గంటలకు బయలుదేరి, 9–45 గంటలకు రాజమహేంద్రవరం చేరుతుందన్నారు. ఇక్కడి నుంచి 6ఇ363 సర్వీసు 10–30 గంటలకు బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు ఢిల్లీ చేరుతుందన్నారు. ఈ ఎయిర్‌బస్సుల్లో 180 సీట్లుంటాయని, వీటిలో రాజమహేంద్రవరం నుంచి 360 మంది ప్రయాణించడానికి అవకాశం ఉందన్నారు.

పిల్లలు బడిలోనే ఉండాలి

జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా

ఐ.పోలవరం: బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, వారిని పనులకు వినియోగించకూడదని ముమ్మిడివరం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహ్మతుల్లా చెప్పారు. ముమ్మిడివరం జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో చిల్డ్రన్స్ డే సందర్భంగా ఆయన అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. విద్యార్థులను ఉద్దేశించి జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ చిల్డ్రన్స్ అంటే భారతదేశ తొలి ప్రధాని చాచా నెహ్రూ జన్మదినంగా పురస్కరించుకుంటామన్నారు. 14 ఏళ్ల లోపు చిన్నారులు నిర్బంధ విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలోనే ఉండాలన్నారు. చిన్నారులు ఫ్యాక్టరీల్లో, కిరాణా షాపుల్లో, మరే ఏ ఇతర ఇతర సంస్థల్లో గాని పని చేస్తే చట్టరీత్యా నేరమన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్ధారించుకుని అందుకు అనుగుణంగా కష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి సత్యనారాయణ, ముమ్మిడివరం ఎస్సై, జెడ్పీ బాయ్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోబోటిక్ అప్లికేషన్‌పై వర్క్‌షాపు

బాలాజీచెరువు: జేఎన్‌టీయూకేలో ఐఐఐపీటీ డైరెక్టర్ బీ.టీ.కృష్ణ ఆధ్వర్యంలో రోబోటిక్ అప్లికేషన్ కస్టమ్ ఎంబెడెడ్ బోర్డ్‌ను అభివృద్ధి చేయడంపై మూడు రోజులపాటు నిర్వహించే ఉచిత వర్క్‌షాపు గురువారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా ఇన్‌చార్జి రిజిస్ట్రార్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రపంచలో ఆదరణలో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డైటాసైన్స్ వంటి కోర్సులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రపంచ సాంకేతికరంగంలో భారతదేశం ముందంజలో ఉందని, రోబోటిక్, ఐటోటీ తదితర డిమాండ్ కోర్సులు అభ్యసించి నిష్ణాతులుగా రూపొందాలన్నారు. జేఎన్‌టీయూ అనంతపురం మాజీ వీసీ, ఈసీఈ ప్రొఫెసర్ ఎస్.శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ ఇండస్ట్రీ 4.0 దృష్టిలో ఉంచుకుని ఎంటెక్ రోబోటిక్స్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రారంభించాలని యూనివర్సిటీ అధికారులను కోరారు. శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న జీకర్స్ ఎంప్లాయిమెంట్ ప్రతినిధులను అభినందించారు. రిసోర్స్ పర్సన్లు రాజా, భువనేశ్వరి రోబోటిక్ అప్లికేషన్ అభివృద్ధి చేయడం, ఎంబెడెడ్ బోర్డుల రూపకల్పన పద్ధతులు వివరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ కె.దుర్గాగంగారావుతో పాటు వర్సిటీ అనుబంధ ప్రైవేట్ కళాశాలల నుంచి 50మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల ఆశలపై నీళ్లు చల్లిన బడ్జెట్

పిఠాపురం: సూపర్ సిక్స్ పథకాలు అందుతాయని అవన్నీ బడ్జెట్‌లో ప్రజలకు అందించడానికి నిధులు కేటాయిస్తారని ఎదురు చూసిన ప్రజల ఆశలపై రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ నీళ్లు చల్లిందని మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ పిఠాపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ వంగా గీత అన్నారు. ఆమె గురువారం పిఠాపురంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ జనరంజకంగా ఉంటుందని ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. కాని వారి ఆశలను అడియాశలు చేస్తూ ప్రజలకు ఏవిధంగాను ఉపయోగపడని బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారని ఆమె విమర్శించారు. సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసుల బనాయించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.



సాక్షి, ప్రియదర్శిని సంస్థ ఆధ్వర్యంలో మూగ, చెవిటి పిల్లల ఆశ్రమంలో ఏర్పాటు చేసిన మ్యూజికల్ చైర్ పోటీల్లో మూగ, చెవిటి విద్యార్థులు



కబడ్డీ పోటీల్లో తలపడుతున్న దివ్యాంగ విద్యార్థులు



వివిధ ఆటల పోటీల్లో బహుమతులు పొందిన విద్యార్థులతో ఆశ్రమ నిర్వాహకురాలు కె.స్వప్న వర్మా, సాక్షి సిబ్బంది

ఆహ్లాదంగా... ఆనందంగా...

- 'సాక్షి' ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం
- ప్రియదర్శిని ఆశ్రమంలో చెవిటి, మూగ పిల్లల ఆటలతో కేరింతలు
- వివిధ రకాల ఆటల్లో ఉత్సాహంగా పాల్గొన్న పిల్లలు
- మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటు 150 మందికి బహుమతులు
- కేక్ కటింగ్‌తో ముగిసిన వేడుకలు



ఆశ్రమంలో నిర్వాహకులతో పిల్లలు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): వారంతా ఒక ప్రత్యేక అవసరాలు గల పిల్లలు. వారు మాట్లాడలేరు.... వినలేరు.. అయితే బాలల దినోత్సవం సందర్భంగా 'సాక్షి' ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు వారిలో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని నింపాయి. ఉదయం నుంచి వారితో గడిపి, వారిని ఆటలలో ప్రోత్సహించి, అందరికీ బహుమతులు పంచి వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు సాక్షి మీడియా గ్రూప్, ప్రియదర్శిని చెవిటి, మూగ ఆశ్రమం ఆధ్వర్యంలో గురువారం చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ప్రియదర్శిని ఆశ్రమంలో...

రాజమహేంద్రవరంలోని మున్సిపల్ కాలనీలో ప్రియదర్శిని ఆశ్రమంలో చదువుకుంటున్న బాలబాలికలు 150 మందికి పైగా ఉన్నారు. వీరందరూ స్పెషల్ ఎడ్యూకేట్ టీచర్స్ ఆధ్వర్యంలో విద్యను అభ్యసిస్తున్నారు. అంతే కాకుండా వీరు వివిధ గేమ్స్‌లో నిష్ణాతులు కావడం విశేషం. చిత్రలేఖనం, కబడ్డీ, కేరమ్స్, రన్నింగ్, వాలీబాల్, మ్యూజికల్ చైర్స్ తదితర స్పోర్ట్స్‌లో తమ కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఇటువంటి పిల్లల మధ్య చిల్డ్రన్స్ డే సాక్షి ఆధ్వర్యంలో జరుపుకోవడంతో పిల్లలు చాలా ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆటల్లో ప్రతిభ చూపి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సాక్షి స్టాఫ్ రిపోర్టర్ ఎస్.ఫయాజ్ బాషా, రిపోర్టర్లు డి.సత్యంబాబు, పి.గంగాధర్, కేవీవీఎస్ నారాయణ, ఫొటోగ్రాఫర్ గరగ ప్రసాద్, సాక్షి టీవీ రిపోర్టర్ జితేంద్ర పాల్గొన్నారు.

ఆటలాడి.... బహుమతులు ఇచ్చి....

ప్రియదర్శిని ఆశ్రమం నిర్వాహకురాలు కాకి స్వప్న, తమ బృందంతో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. రన్నింగ్, కేరమ్స్, కబడ్డీ, వాలీబాల్, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కబడ్డీలో చాలా ప్రొఫెషనల్‌గా సైగల ద్వారా ఆవతల టీమ్‌ని ఓడించారు. మాటలు రాకపోయినా, వినబడక పోయినా సైగల ద్వారా వారందరూ ఒక జట్టుగా పోటీలో పాల్గొనడం చాలా ఆశ్చర్యాన్ని కల్గించింది. ఒకరిని ఒకరు ఉత్సాహపరుచుకోవడం, ప్రోత్సహించుకోవడం, గేమ్ పూర్తి అయిన తరువాత ఆనందంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకోవడం చూసే వారికి చాలా ఆనందం కలిగించింది. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రోత్సాహక బహుమతులను కూడా అందచేశారు. సాక్షి ఆధ్వర్యంలో అక్కడ ఉన్న 150 మందికి పైగా పిల్లలకు గిఫ్టులను అందజేశారు. అనంతరం వారి కేరింతల మధ్య కేక్ కట్‌చేసి వారితో ఆనందాన్ని పంచుకున్నాం.

సాక్షికి అభినందనలు



ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల పిల్లల్లో నూతన ఉత్సాహం కలుగుతుంది. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన 'సాక్షి'కి ప్రత్యేక అభినందనలు. పిల్లలతో రోజంతా ఆటలతో గడపడమే కాకుండా వారికి బహుమతులు, గిఫ్టులు ఇచ్చి వారికి ప్రోత్సాహం ఇచ్చినందుకు ధన్యవాదాలు. – కె.స్వప్నవర్మ, ఆశ్రమ నిర్వాహకురాలు

ఆనందంగా ఉంది



ఈ రోజు చాలా ఆనందంగా ఉంది. మాకు పండగలా ఉంది. చాలాకాలం తరువాత మేమందరం పోటీలలో పాల్గొని బహుమతులు గెలుచుకున్నాం. చాచా నెహ్రూకి బాలలంటే ప్రత్యేక ఇష్టమని మా టీచర్ చెప్పారు. ఇప్పుడు మీ ద్వారా ఈ విధంగా ఆయన జన్మదినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉంది. – యామిని లత, ఆశ్రమ విద్యార్థిని

బహుమతులు చాలా బాగున్నాయి



ఉదయం నుంచి ఆటల పోటీలతో ఉత్సాహ పరిచి, మాకు బహుమతులను అందచేసిన సాక్షికి కృతజ్ఞతలు. పుట్టిన రోజున మాత్రమే కేక్ కట్ చేస్తాం. ఈ రోజు మాతో కేక్ కట్ చేయించిన సాక్షి స్టాఫ్‌కి మరోసారి అభినందనలు. – లిఖిత, ఆశ్రమ విద్యార్థిని

(పిల్లల సైగలను స్పెషల్ ఎడ్యూకేట్ టీచర్స్ అనువాదం చేసి చెప్పారు)

లక్ష్య సాధనకు యత్నించాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత



చిన్నారులతో కలెక్టర్ ప్రశాంతి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత తదితరులు

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించడానికి ప్రయత్నం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత పిలుపునిచ్చారు. గురువారం రాజమహేంద్రవరంలోని శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలల దినోత్సవంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, డీఎల్ఎస్ఏ కార్యదర్శి ప్రకాష్‌బాబు ముఖ్యఅతిథులుగా పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ తాను ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసి నేడు ఉన్నతమైన స్థానానికి చేరుకున్నానన్నారు. ప్రతి ఒక్కరూ వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. పిల్లల కోసం తల్లిదండ్రులు ఎన్నో కష్టాలను ఓర్చి స్కూళ్ళకు పంపుతారని, ఉపాధ్యాయుల, తల్లి తండ్రుల పేరు నిలిపేలా ఇష్టంతో కూడి కష్టపడి విద్యను అభ్యసించాలన్నారు. విద్యతో పాటు క్రీడకూ ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి భవిష్యత్తు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే వారు అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతారన్నారు. క్రమశిక్షణ కలిగి మంచి విషయాలకు దగ్గరగాను, చెడు అంశాలకు దూరంగాను ఉండే విధంగా ప్రవర్తనను అలవర్చుకోవాలని ఆమె హితవు పలికారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల వేషధారణలు ఆలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా యాక్టివిస్ట్ అరెస్ట్

ధవళేశ్వరం: సోషల్ మీడియా యాక్టివిస్ట్ మునగాల హరీశ్వరరెడ్డిని ధవళేశ్వరం పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రకాశం జిల్లా సీఎస్ పురం తనికెళ్ళపల్లె గ్రామానికి చెందిన మునగాల హరీశ్వరరెడ్డి టీడీపీ నేతలకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నాడని ఇటీవల తిరుపతి ఈస్ట్ పోలీసులు అరెస్ట్ చేశారు. అక్కడి కోర్టు రిమాండ్ విధించడంతో తిరుపతి సబ్‌జైల్‌కు తరలించారు. సోషల్ మీడియాలో హరీశ్వరరెడ్డి పెట్టిన పోస్టులపై తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు తలారి మూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ధవళేశ్వరం పోలీసులు కేసు నమోదు చేశారు. బుధవారం తిరుపతి వెళ్లిన ధవళేశ్వరం పోలీసులు పీటీ వారెంట్‌తో హరీశ్వరరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని మూడో అదనపు జూనియర్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించడంతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌కు తరలించినట్లు ధవళేశ్వరం పోలీసులు తెలిపారు. డీఎస్పీ భవ్య కిషోర్ ఆధ్వర్యంలో సీఐ టి.గణేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైస్ ఎంపీపీ, సోషల్ మీడియా కన్వీనర్ల అరెస్టు

తొండంగి: సోషల్‌మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టారన్న కారణంతో తొండంగి వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కన్వీనర్ అడపా సురేష్‌ను గురువారం పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై జగన్మోహన్‌రావు, పోలీసు సిబ్బందితో తొండంగిలో నాగం గంగబాబు స్వగృహానికి వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. ఎటువంటి కారణాలు తెలపకుండా, నోటీసులు కూడా ఇవ్వకుండా అదుపులోకి తీసుకున్నారని గంగబాబు కుటుంబ సభ్యులు తెలిపారు. శృంగవృక్షంకు చెందిన వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కన్వీనర్ అడపా సురేష్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరిని తుని రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి సోషల్ మీడియా పోస్టింగ్‌లపై విచారణ చేస్తున్నారు. వీరిపై కేసు నమోదు చేశామని శుక్రవారం కోర్టులో హాజరుపరుస్తామని తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు తెలిపారు.



తొండంగిలో వైస్ ఎంపీపీ నాగం గంగబాబును అరెస్టు చేసి జీపులో ఎక్కించుకుని తీసుకెళ్తున్న పోలీసులు

నేడు సత్యదేవుని గిరి ప్రదక్షిణ

- ఉదయం ఎనిమిది గంటలకు పల్లకీ మీద, మధ్యాహ్నం రెండు గంటలకు ప్రచార రథంపై కార్యక్రమం



గిరి ప్రదక్షిణ జరిగే రత్నగిరి, సత్యగిరి కొండల ఏరియల్ వ్యూ

అన్నవరం : కార్తిక పౌర్ణమి పర్వదినం సందర్భంగా శుక్రవారం సత్యదేవుని గిరి ప్రదక్షిణ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ఏటా భారీ సంఖ్యలో భక్తులు వస్తున్నందున కొండదిగువన ట్రాఫిక్ జామ్ అవుతున్న నేపథ్యంలో ఈసారి రెండుసార్లు గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉదయం ఎనిమిది నుంచి 11 గంటల వరకు స్వామివారి పల్లకీ మీద, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు స్వామివారి ప్రచార రథం మీద గిరి ప్రదక్షిణ నిర్వహిస్తారు. భక్తులు రెండు కార్యక్రమాలలో పాల్గొనవచ్చు.

ఆరు గంటలకు పంచ హారతులు, ఏడు గంటలకు జ్వాలాతోరణం


సాయంత్రం ఆరు గంటలకు పంపా నది వద్ద తెప్పోత్సవ పంటుపై పంపా నదీ హారతుల కార్యక్రమం నిర్వహించనున్నారు. సత్యదేవునికి పూజలు చేసిన అనంతరం అర్చక స్వాములు పంపా నదికి చీర, సారె సమర్పిస్తారు. తరువాత పంపా నదికి పంచ హారతులు సమర్పించి వాటిని ఒడ్డున గల భక్తులకు చూపిస్తారు. రాత్రి ఏడు గంటలకు తొలిపావంచా వద్ద సత్యదేవుని జ్వాలాతోరణం నిర్వహించనున్నారు. లక్షకు పైగా భక్తులు ఈ కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉందన్న అంచనాతో అధికారులు ఏర్పాట్లు చేశారు.

తొలిపాంచా నుంచి రత్నగిరి, సత్యగిరిల మీదుగా పవర్‌హౌస్ వరకు...

శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలకు సత్యదేవుడు, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో తొలిపాంచా వద్దకు ఊరేగింపుగా తీసుకువస్తారు. అక్కడ స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేస్తారు. అనంతరం దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ రామచంద్రమోహన్ కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణ ప్రారంభిస్తారు. తొలిపాంచా నుంచి వేలాది మంది భక్తులు వెంట రాగా సత్యదేవుడు, అమ్మవార్లను ఊరేగింపుగా సుబ్బరాయపురం, మెయిన్‌రోడ్డు ద్వారా బెండపూడి సమీపంలోని పుష్కర కాల్వ వద్దకు చేర్చుతారు. అక్కడ బెండపూడి గ్రామస్తులు స్వాగతం పలుకుతారు. అక్కడ నుంచి పుష్కర కాల్వ పక్క నుంచి నడుస్తూ రత్నగిరి, సత్యగిరి కొండలను తొలిచి నూతనంగా నిర్మించిన రోడ్డు ద్వారా ఉదయం 11 గంటలకు పంపా తీరానికి సత్యదేవుని పల్లకీ చేరుకుంటుంది. మార్గ మధ్యలో రెండు చోట్ల స్వామి, అమ్మవార్లు విడిది చేస్తారు. అక్కడ పండితులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పంపా తీరానికి చేరిన స్వామి, అమ్మవార్లకు అక్కడ మంటపంలో పూజలు చేసిన అనంతరం తిరిగి రత్నగిరికి చేరుస్తారు. మధ్యాహ్నం జరిగే గిరి ప్రదక్షిణలో సత్యరథంపై స్వామి, అమ్మవారిని ఊరేగిస్తారు. భక్తులకు ఐదు చోట్ల ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి పాలు, పండ్లు, మజ్జిగ, పులిహోర పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశారు. దేవస్థానం ఈఓ రామచంద్రమోహన్ గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. భక్తుల కాళ్లు కాలకుండా గిరిప్రదక్షిణ రోడ్డును నీటితో తడపాలని సిబ్బందిని ఆదేశించారు.

హామీలు అమలు చేయలేకే అక్రమ అరెస్టులు

- కాపరపు రమణ అరెస్టు హేయమైన చర్య
- వైఎస్సార్ సీపీ జగ్గంపేట కోఆర్డినేటర్ తోట నరసింహం



గోకవరం: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయలేక, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి సోషల్ మీడియా యాక్టివిస్టులపై ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తోందని వైఎస్సార్ సీపీ జగ్గంపేట కోఆర్డినేటర్ తోట నరసింహం అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగ్గంపేట నియోజవర్గానికి చెందిన వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ కాపరపు రమణను గతంలో ఎప్పుడో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెట్టారనే అభియోగంతో ఇప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారన్నారు. ఈ విషయం వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ దృష్టికి తీసుకెళ్లనన్నారు. ఇటువంటి తప్పుడు కేసులు పెడితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. నేను ఒక మాజీ మంత్రిగా, మాజీ పార్లమెంట్ సభ్యుడుగా చెబుతున్నాను..ఇటువంటి తప్పుడు కేసులకు భయపడే పరిస్థితి లేదని ప్రభుత్వాన్ని, పోలీసులను హెచ్చరించారు. గతంలో మేము ఇలాగే చేయాలనుకుంటే మీరు ఎక్కడ తిరిగే పరిస్థితి ఉండేదికాదు. దానిని దృష్టిలో పెట్టుకోవాలి. ఇలాంటి తప్పుడు కేసులు బనాయించడం అనేది చాలా హేయమైన చర్య. జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని కార్యకర్తలందరూ సోషల్ మీడియా యాక్టివిస్టు రమణకు అండగా ఉంటామన్నారు. ఇప్పటికే పార్టీ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ గుల్లా ఏడుకొండలు ఈ కేసుకు చెందిన న్యాయపరమైన చర్యలు తీసుకున్నారన్నారు. కాపరపు రమణ కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందన్నారు.

క్లుప్తంగా

17న జిల్లా కబడ్డీ జట్ల ఎంపిక

సామర్లకోట: ఈనెల 17వ తేదీన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్త్రీ, పురుషుల కబడ్డీ జట్ల ఎంపికకు స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్‌లో ఒక రోజు శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కొండపల్లి శ్రీను తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ డిసెంబరు 5 నుంచి 8వ తేది వరకు ప్రకాశం జిల్లా, ఒంగోలు మండలం సంతనూతలపాడులో 71వ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీలకు సంబంధించి జిల్లా జట్లను ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లాకు చెందిన క్రీడాకారులు ఆధార్‌కార్డు, ఫొటోలతో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు హాజరు కావలసి ఉంటుందన్నారు. జిల్లాకు చెందిన పీడీలు, కోచ్‌లు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యుల పర్యవేక్షణలో శిక్షణ పూర్తయిన వెంటనే ఎంపిక జరుగుతుందని చెప్పారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ ఎంపికకు హాజరు కావాలన్నారు. పురుషులు 85 కేజీలు, స్త్రీలు 75 కేజీల లోపు బరువు ఉండాలన్నారు. వివరాలకు 94911 91101, 94921 66997కు సంప్ర దించాలని కొండపల్లి శ్రీను సూచించారు.

రాళ్ల గోడను ఢీకొని బోటు ధ్వంసం


రాళ్ల గోడను ఢీకొని ధ్వంసమైన బోటు

కొత్తపల్లి: వేటకు వెళ్లిన మత్స్యకారుల బోటు తిరిగి వస్తుండగా రాళ్ల గోడను ఢీకొని ధ్వంసమైంది. బాధితుడు బొందు ఇస్సాకు తెలిపిన వివరాల మేరకు మండలంలోని ఉప్పాడ శివారు సుబ్బంపేటకు చెందిన తన బోటుపై మత్స్యకారులు తెల్లవారు జామున చేపల వేటకు వెళ్లారు. వేట ముగించుకుని తిరిగి వస్తుండగా కెరటాల ఉధృతికి బోటు రాళ్ల గోడను ఢీకొట్టింది. దీంతో బోటు, వలలు పూర్తిగా ధ్వంసమై సుమారు రూ.3 లక్షల వరకు నష్టం వాటినట్లు తెలిపారు.

దేవస్థాన భోజనంబు

సఖినేటిపల్లి: దేవస్థాన భోజనం భక్తులకు మహాప్రసాదం అయ్యింది.. మది నిండా భక్తితో ఎక్కడెక్కడి నుంచో వచ్చేవారికి ఆ ప్రసాదం కడుపు నింపుతోంది.. ఇందులో అంతర్వేది లక్ష్మీనృసింహుని దేవస్థానం అరుదైన ఖ్యాతిని సొంతం చేసుకుంది. ఇక్కడ నిత్యాన్నదానానికి భక్తుల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. ఈ పథకం మొదలై దశాబ్దన్నర దాటింది. దీనికి దాతలు, భక్తుల నుంచి విరాళాలు ఇబ్బడి ముబ్బడిగా వస్తుండడంతో మరింత మెరుగైన భోజన సౌకర్యాల కల్పనకు, తగిన భవనాలకు దేవస్థానం చర్యలు చేపట్టింది. స్వామి దర్శనానికి వస్తున్న భక్తులందరికీ కడుపు నిండా పసందైన, రుచికరమైన వంటకాలతో భోజనం పెడుతున్నారు. కేవలం 20 నిమిషాల్లో 100 కిలోల బియ్యం ఉడికేటట్టుగా స్టీమ్‌పై పనిచేసే స్టీల్ కుక్కర్లతో అన్నం సిద్ధం చేస్తున్నారు. సాధారణ రోజుల్లో రెండు వేల మందికి, పండగ రోజుల్లో నాలుగు వేల మందికి, ప్రస్తుత కార్తిక మాసం శని, ఆదివారాల్లో సుమారు పది వేల మందికి ఈ ప్రసాదం వడ్డిస్తున్నారు.

ఆ ఆలోచనకు కార్యరూపం

మాజీ ఎమ్మెల్యే అల్లూరి కృష్ణంరాజు ఆలోచనతో అన్నదాన పథకానికి నాడు బీజం పడింది. లక్ష్మీనృసింహుని దర్శనానికి ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అప్పట్లో ఇక్కడ సరైన భోజన సౌకర్యం ఉండేది కాదు. దీంతో వారి ఇబ్బందులు గుర్తించిన కృష్ణంరాజు, ఆలయం ఆధ్వర్యాన అన్నదానం నిర్వహిస్తే వారంతా సంతోషిస్తారని భావించారు. లక్ష్మీనృసింహస్వామి నిత్యాన్నదాన ట్రస్టును 2009 అక్టోబర్ 28న ఏర్పాటు చేశారు. ఆయన కృషితో దినదినాభివృద్ధి చెందుతున్న నిత్యాన్నదాన పథకం భక్తులు, దాతల సాయంతో దేవస్థానానికి వన్నె తెచ్చి పెట్టింది. భక్తులకు భోజన సౌకర్యం ప్రారంభించిన మొదటి నెల రోజులు జంపన రామరాజు కుమారులు జంపన సత్యనారాయణరాజు, వెంకటరంగరాజు కలిపి భక్తులకు సొంత విరాళాలతో అన్నదానం అమలు చేశారు. ప్రస్తుతం నిత్యాన్నదానాన్ని అత్యంత పటిష్టంగా దేవస్థానం నిర్వహిస్తోంది. బూర్లు, పులిహోరతో పాటు ఆవకాయతో భోజనం పెడుతున్నారు. అడిగి మరీ సిబ్బంది భోజనం పెట్టి ఆకలి తీర్చుతున్నారు. ఇక్కడ అన్నదానం అమలు చాలా బాగుందని భక్తులు అంటున్నారు.

సమర్థవంతంగా అమలు



దాతలు, భక్తుల సహకారంతో నిత్యాన్నదాన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. అన్నదాన ట్రస్ట్‌కు వస్తున్న విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి, వాటిపై వచ్చే వడ్డీతో భక్తులకు భోజన సౌకర్యం కల్పిస్తున్నాం. ఎక్కడా ఇబ్బంది రాకుండా ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నాం.

–వి.సత్యనారాయణ,
అసిస్టెంట్ కమిషనర్,
అంతర్వేది దేవస్థానం

వన్నె తెచ్చిన పథకం



దేవస్థానంలో అన్నదాన పథకాన్ని దశాబ్దన్నరగా పటిష్టంగా నిర్వహిస్తున్నారు. భోజన సౌకర్యం కల్పించేందుకు దాతలు అధిక శాతం మంది వస్తున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్టుగా దేవస్థానం అన్ని సౌకర్యాలు సమకూరుస్తోంది. అన్ని ఏర్పాట్లు చేస్తుంది.

–రాజా కలిదిండి కుమార
రామ గోపాలరాజా బహద్దూర్, చైర్మన్,
ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్,
అంతర్వేది దేవస్థానం

పెళ్లి భోజనంలా..



నిత్యాన్నదానంలో భోజనం పెళ్లి భోజనంలా ఉంటోంది. బూర్లు, పులిహోర వడిస్తున్నారు. భోజనం నాణ్యతగా ఉంటోంది. స్వామివారి సన్నిధిలో ఇలాంటి ప్రసాదం ఆరగించడం అదృష్టంగా భావిస్తున్నాను. చాలా చక్కగా ఉంది.

–మంజుల,
బెంగళూరు

- అత్యంత రుచికరంగా ఆహారం
- అంతర్వేదికి ప్రత్యేక స్థానం
- 15 సంవత్సరాలుగా భక్తులకు ఏర్పాట్లు

నిత్యాన్నదాన పథకంలో స్వామి ప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు →



పులిహోరే మహాప్రసాదం

- రత్నగిరికి వచ్చే వేల మందికి వితరణ
- ఉదయం నుంచి సాయంత్రం వరకూ..

అన్నవరం: సత్యదేవుని దర్శనమంటేనే మహాభాగ్యం.. అందునా కార్తిక మాసం స్వామిని దర్శించుకుంటే పుణ్యఫలం.. కార్తిక మాసంలో భక్తుల రద్దీని పురస్కరించుకుని పులిహోర ప్రసాదాన్ని నిరంతరాయంగా అందిస్తుండడంతో భక్తులకు ఊరట కలుగుతోంది. సత్యదేవుని వ్రతాలాచరించి తరువాత సత్యదేవుని దర్శనానికి గంటల తరబడి ఉపవాసంతో వేచిఉండే భక్తులు ఆలయం నుంచి వెలుపలకు రాగానే దేవస్థానం పంపిణీ చేస్తున్న పులిహోర వారికి మహా ప్రసాదమనే భావన కలిగిస్తోంది. వారు తిన్నంత పులిహోర భక్తులకు పెడుతుండడంతో ఆకలి, అలసట ఇట్టే మాయమవుతున్నాయి. సత్యదేవుని నిత్యాన్నదాన పథకంలో రోజూ ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకూ ఒక్కోసారి మూడు గంటల వరకూ భక్తులకు భోజనం పెడుతుంటారు. రోజుకు నాలుగు వేల నుంచి ఐదు వేల మంది భక్తులకు ఈ విధంగా భోజనం వడ్డిస్తుంటారు. అయితే కార్తిక మాసంలో సాధారణ రోజుల్లో 30 వేల నుంచి 40 వేల మంది భక్తులు, పర్వదినాల్లో 50 వేల నుంచి లక్షకు పైగా భక్తులు సత్యదేవుని సన్నిధికి విచ్చేస్తుంటారు. ఇందులో చాలామంది సత్యదేవుని దర్శనం అయ్యాక స్వామివారి అన్నదానంలో భోజనం చేయాలని భావిస్తారు. అయితే ఐదు వేలకు మించి అన్నదాన హాలులో భోజనం పెట్టే అవకాశం లేదు. అందువల్ల కార్తిక మాసమంతా భక్తులకు ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ ఇక్కడి రామాలయం ఎదురుగా ఉన్న సర్క్యులర్ మండపం వద్ద దద్దోజనం, పులిహోర పంపిణీ చేస్తున్నారు. దద్దోజనం ఉదయం పది, 11 గంటల వరకూ మాత్రమే పంపిణీ చేస్తుండగా, పులిహోర మాత్రం సాయంత్రం వరకూ అందజేస్తున్నారు. ఈ సర్క్యులర్ మండపం పక్కనే విశ్రాంతి షెడ్డు ఉండడంతో భక్తులు పులిహోరతో ఆ షెడ్డులోకి వచ్చి అక్కడ భుజిస్తున్నారు. ఆ షెడ్డు పక్కనే చేతులు కడుక్కునేందుకు కుళాయిలు, మినరల్ వాటర్ ప్లాంట్ ఉండడంతో భక్తులకు ఉపయుక్తంగా ఉంది. రోజూ పది వేల మందికి పైగా పులిహోర పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.


అన్నవరం సర్క్యులర్ మండపంలో పులిహోర పంపిణీ చేస్తున్న సిబ్బంది


పులిహోర భుజిస్తున్న అయ్యప్ప స్వాముల బృందం

రుచి ఏమాత్రం తగ్గకుండా చర్యలు

అన్నదాన పథకంలో స్వామివారికి నివేదన చేసే పులిహోర రుచికరంగా తయారు చేయాలని ఆదేశించాం. సహజంగానే అన్నవరం దేవస్థానం పులిహోర చాలా బాగుంటుందనే పేరు ఉంది. అయితే వేల మందికి పంపిణీ చేసే సందర్భాల్లో వేగంగా తయారు చేయాల్సి ఉంటుంది. అప్పుడు కూడా రుచి ఏమాత్రం తగ్గకుండా చూడాలని సిబ్బంది సూచించాం.

– రామచంద్రమోహన్,
ఈఓ, అన్నవరం దేవస్థానం

చాలా బాగుంది

మేము ఏలూరు నుంచి వచ్చి సత్యదేవుని దర్శనం చేసుకున్నాం. ఇక్కడ పులిహోర పంపిణీ చేస్తున్నట్లు తెలుసుకున్నాం. ఆకులో పులిహోర చాలా ఎక్కువ పెట్టారు. భోజనంలా తిన్నాం. చాలా రుచిగా ఉంది. అయితే దద్దోజనం అయిపోయిందని చెప్పారు. అది కూడా పంపిణీ చేస్తే బాగుంటుంది.

– అయ్యప్పస్వాముల బృందం,
ఏలూరు

వరకట్నం వేధింపులతో వివాహిత ఆత్మహత్య

పిఠాపురం: గొల్లప్రోలు నగర పంచాయతీకి చెందిన ఒక వివాహిత వరకట్నం వేధింపులతో ఆత్మహత్య చేసుకున్నట్లు తుని రైల్వే ఎస్సై బి.శ్రీనివాసరావు తెలిపారు. ఆయన కథనం మేరకు గొల్లప్రోలు నగర పంచాయతీకి చెందిన తొగరు దివ్య (28) తన భర్త తొగరు రమేష్, అత్తమామల వేధింపులు తాళలేక గురువారం మధ్యాహ్నం రైలుపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమెకు వివాహమై మూడేళ్లు అయ్యిందని, పిల్లలు లేరని, ఆమె తల్లిదండ్రులది పెద్దాపురం మండలం చదలవాడ కాగా ఆమె గొల్లప్రోలు నగర పంచాయతీ అత్తవారింట్లో ఉంటోందన్నారు. ఆమె బంధువుల ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పోక్సో కేసులో వ్యక్తి అరెస్టు

ప్రత్తిపాడు: అదృశ్యమైన విద్యార్థిని తల్లిదండ్రుల చెంతకు చేరింది. ఆమెను వెంట తీసుకుపోయిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు.

గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామానికి చెందిన విద్యార్థినిని ఆ గ్రామానికే చెందిన బొడ్డు ప్రకాష్ అనే జాన్ గత నెల 22న మాయమాటలు చెప్పి తీసుకుపోయాడు.

విద్యార్థిని తల్లి నూకరత్నం ఫిర్యాదు మేరకు డీఎస్పీ శ్రీహరిరావు ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి ప్రత్తిపాడు జాతీయ రహదారిపై ఉన్న పాదాలమ్మ తల్లి గుడి వద్ద గురువారం సాయంత్రం ప్రకాష్‌ను అదుపులోకి తీసుకున్నారు. విద్యార్థినిని స్థానిక తహసీల్దార్ వద్ద హాజరుపరచి, ఆమె తల్లిదండ్రులను అప్పగించారు. శుక్రవారం నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

- గాయాలపాలైన డ్రైవర్
- ముందు వెళ్తున్న లారీ సడన్‌గా స్లో కావడంతో ఢీకొన్న తుఫాన్

రాజానగరం: జాతీయ రహదారిపై తూర్పుగానుగూడెం వద్ద గురువారం జరిగిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. హైదరాబాద్‌లోని పటాన్ చెరువు నుంచి విశాఖపట్టణానికి నేవీకి చెందిన మెటల్ మెటీరియల్ లోడుతో వెళ్తున్న తుఫాన్ వాహనం అతివేగంతో ముందు వెళ్తున్న లారీని ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న వాహనాన్ని అకస్మాత్తుగా నెమ్మదించడంతో తుఫాను వాహనాన్ని ఆ డ్రైవర్ నియంత్రించలేక ఢీ కొట్టాడు. దీంతో తుఫాను వాహనం ముందు భాగం నుజ్జయ్యింది. డ్రైవర్ పక్కన కూర్చున్న ఇద్దరు వ్యక్తులు అందులో కూరుకుపోయి ప్రాణాలు కోల్పోయారు. వారి వద్ద ఉన్న ఆధార్, డ్రైవింగ్ లైసెన్సుల ఆధారంగా ఆశిష్‌కుమార్ త్రిపాఠి (32), షేక్ షాయిబజ్ (23)లుగా గుర్తించారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ నగేష్ మాత్రం గాయాలతో సురక్షితంగా బయటపడ్డాడు. అతనిని చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మనోహర్ తెలిపారు.


వాహనంలో ఇరుక్కుపోయి మృతి చెందిన త్రిపాఠి, షాయిబజ్

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

■ కమర్షియల్, రెసిడెన్షియల్ స్థలములు అమ్మకము, కొనుగోలు, కాకినాడ, కృష్ణనగర్, త్యాగరాజనగర్, శాస్త్రినగర్, వి.ఎస్.లక్ష్మీ కాలేజీ మెయిన్‌రోడ్ కూడలిలో పెట్రోల్ బంకుకు అనువైన స్థలము, రాజేశ్వరి నగర్‌లో బిల్డింగ్ కలదు. సంప్ర။ పి.ఎ.స్వామి, ✆ : 99481 07949 [R-87]

GODOWN FOR SALE

■ కాకినాడలో 30 సెంట్లు (1457 చ။గ။)లో 8000 చ။ అ။ మొత్తం లేదా విడిగా (4x365 చ။గ။లు) నెలకు 1,00,000 (లక్ష) పైగా అద్దెలు వచ్చే గొడౌన్ అమ్మకమునకు కలదు. ✆ : 99493 43008 [R-2220]

PLOT FOR SALE

■ కాకినాడ జగన్నాధపురం జమ్మిచెట్టు పొన్నమండవారి వీధిలో 144 చ.గ. స్థలం అమ్మకమునకు ఉన్నది. ఆసక్తిగల వారు క్రింది నెంబరుకు సంప్రదించగలరు. ✆ : 9193046 61187 [R-1260824]

Services

GOLD FINANCE



■ బంగారం బ్యాంకులలో / ముత్తూట్ మనప్పురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. ✆ : 98491 38626 [R-1260825]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2575]

Wanted

■ కాకినాడ సర్పవరం జంక్షన్ వద్ద ఫుడ్ సెంటర్‌లో పనిచేయుటకు వంట మాస్టర్లు, క్లాస్ బాయ్, గూడ్స్ ఆటో డ్రైవరు, గుమస్తా, సేల్స్ M/F, పొలంలో పనిచేయుటకు ఆడ, మగ జంట కావలెను. సంప్ర။ 99493 43008 [R-2221]

■ ఆప్తా హోమ్ కేర్ హైదరాబాద్ కేరటేకర్స్ కావలెను. జీతం: 16-20 వేలు, సంవత్సరం లోపు 22-25కి పెరిగే అవకాశం. 20-45 లోపు M/Fఉచితభోజనం,వసతి. 7680922316 [G-1830]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818892 [M-1253914]

■ హైదరాబాద్‌లోని ఓల్డ్ ఏజ్ హోమ్‌లో పని చేయడానికి లేడీ వంట మనిషి కావలెను. మంచి జీతము, రూము+భోజనం ఫ్రీ. Ph: 9700699996, 9866255412 [HA-887]

■ కన్సల్టెన్సీ కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ:15-40వేలు. ఫ్రీ రూం+ భోజనం. HYD. 6309020999 [HA-98991]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12,000/-. ఫోన్ : 95507 45296 [V- 6602]

■ కేంద్ర ప్రభుత్వ సంస్థ నందు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను.డిగ్రీ చదివిన అభ్యర్థులు కావలెను,అన్ని రకాల ప్రభుత్వ కాంట్రాక్ట్ ఉద్యోగాలకు.99499 42245. [T-2385]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010


గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఉత్తమ పురస్కారం ఉత్తుత్తిగా..

- ప్రదానానికి అవరోధంగా నిలచిన వరదలు, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్
- ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో 26 మందికి నిలిపివేత
- హెచ్‌ఓడీల నుంచి అందుకోవాలని ఉన్నతాధికారుల ఆదేశం
- నిర్వేదం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు
- తమ వారి మధ్య గౌరవంగా అందజేయాలని ప్రభుత్వానికి వినతి

కొత్తపేట: ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాల్లో ఉత్తమ సేవా పురస్కారం అందుకోవడం అరుదైన గౌరవం. ఆ పురస్కారాన్ని అంతటి స్థాయి కలిగిన అమాత్యుల చేతుల మీదుగా కాకుండా ఆయా విభాగాల అధికారుల నుంచి అందుకోవలసి రావడంపై పురస్కార గ్రహీతలు ఉసూరుమంటున్నారు. 2024 సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా 174 మంది ఉపాధ్యాయ, అధ్యాపకులను ఉత్తమ పురస్కారాలకు ఎంపిక చేశారు. వారిలో పాఠశాల విద్య విభాగం నుంచి 77 మంది, ఇంటర్మీడియెట్ విద్యా విభాగం నుంచి 26 మందిని, సాంకేతిక విద్యా విభాగం నుంచి 16 మందిని, ఉన్నత విద్య విభాగం నుంచి 32 మందిని, కన్వెన్షనల్ డిగ్రీ కాలేజీ విభాగం నుంచి 19 మందిని, ఇంజినీరింగ్ అండ్ ఫార్మసీ విభాగం నుంచి నలుగురు ఉన్నారు. వారందరికీ సెప్టెంబర్ ఐదో తేదీన టీచర్స్ డే సందర్భంగా అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించాల్సి ఉండగా విజయవాడలో వరదల వల్ల వాయిదా వేశారు.

అనంతరం మళ్లీ ఈ నెల 11న జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవాన్ని విజయవాడలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఉభయ గోదావరిలోని ఆరు జిల్లాల నుంచి ఎంపికైన 27 మంది (పాఠశాల విద్య నుంచి 14 మంది, ఇంటర్, సాంకేతిక, ఉన్నత విద్య శాఖల నుంచి 13 మంది) అవార్డుల స్వీకరణకు సిద్ధం కాగా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, అందువల్ల వారికి అవార్డులు ఇవ్వడం లేదని, పురస్కారాల ప్రదానోత్సవానికి రావొద్దని విద్యాశాఖ అధికారులు సమాచారం ఇచ్చారు. దానితో వారంతా చాలా నిరుత్సాహానికి గురయ్యారు. మిగిలిన వారందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రుల పురస్కారాలు అందచేశారు. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్న ఏలూరు జిల్లా పరిధిలో పనిచేస్తున్న ఒకరిని పిలిచి అవార్డు ప్రదానం చేశారు. ఆ అవార్డు గ్రహీతకు ఎన్నికల కోడ్ అడ్డం రాలేదా అని మిగిలిన కొంతమంది ప్రశ్నించారు. మిగిలిన 26 మంది అవార్డులు ఆయా జిల్లాల అధికారుల ద్వారా తీసుకోవాలని అధికారులు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు.


2024 సంవత్సరం ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార జ్ఞాపిక

సీఎం చేతుల మీదుగా ఇవ్వాలి..

ప్రతి ఉత్తమ ఉపాధ్యాయుడు తన అవార్డును ముఖ్యమంత్రి, విద్యాశాఖా మంత్రి చేతుల మీదుగా తీసుకోవాలని, అది తమ జీవితంలో మరపురాని క్షణమని, అది తమ కుటుంబానికి, పాఠశాలకు, జిల్లాకు గౌరవప్రదం, ఇతరులకు స్ఫూర్తిదాయకమని పలువురు పురస్కార గ్రహీతలు వాపోయారు. ఈ ఏడాది ఆరు జిల్లాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన తమకు దక్కలేదని, అందుకు ఎన్నికల కోడ్ మా పాలిట శాపంగా మరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసాక ఒక ప్రత్యేక కార్యక్రమంలో కానీ, సీఎం క్యాంపు కార్యాలయంలో గాని విద్యా దినోత్సవం జరిగిన రీతిలో తమ కుటుంబ సభ్యుల మధ్య పురస్కారాలతో సత్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

ప్రత్యేకంగా నిర్వహించాలి



ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో 26 మంది ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం రాష్ట్ర రాజధానిలో ప్రత్యేకంగా నిర్వహించాలి. జీవితంలో ఒక్కసారి మాత్రమే తీసుకునే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వాధినేత స్వయంగా ప్రదానం చేయాలి. అదే ఉత్తమ గురువులకు ఇచ్చే నిజమైన గౌరవం.

– ఎస్.జ్యోతిబసు, రాష్ట్ర యూటీఎఫ్ కార్యదర్శి,
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

ఎప్పుడు.. ఎలా ఇస్తారో చెపుతారు



ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్ల జిల్లాలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానాలను నిలిపివేశామని తెలిపారు. వారికి ఎప్పుడు ఇస్తారు.. రాజధానికి పిలిచి ఇస్తారా? లేక ఎలా ఇస్తారు.. అనే విషయం రాష్ట్ర ఉన్నతాధికారులు మళ్లీ తెలియచేస్తారు.

– షేక్ షాలీమ్ బాషా, డీఈఓ,
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా


భక్తజన సంద్రమైన రత్నగిరి

- నేడు కార్తిక పౌర్ణమి సందర్భంగా ముందు రోజే ఆలయానికి రాక
- ఏర్పాట్లు చేసిన అధికారులు

అన్నవరం: రత్నగిరి సత్యదేవుని సన్నిధి గురువారం భక్తజనసంద్రమైంది. శుక్రవారం కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని గురువారం సాయంత్రానికే సుమారు 30 వేల మంది భక్తులు తరలివచ్చారు. హైదరాబాద్ , విజయవాడ నుంచి వచ్చిన భక్తులు దేవస్థానం బస్సులు, ఆటోల్లో రత్నగిరికి చేరుకున్నారు. శుక్రవారం నాటికి సుమారు లక్ష మంది రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. పౌర్ణమి సందర్భంగా ఆలయాన్ని తెల్లవారుజామున ఒంటి గంటకు తెరవనున్నారు. ఆలయప్రాంగణంలో తొక్కిసలాట జరగకుండా పశ్చిమ రాజగోపురం వద్ద కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేసి క్రమ పద్ధతిలో భక్తులను దర్శనానికి పంపనున్నారు.

స్వామివారిని దర్శించిన 40 వేల మంది

గురువారం సుమారు 40 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించి పూజలు చేశారు. స్వామివారి వ్రతాలు 3,500 జరిగాయి. సుమారు ఐదు వేల మందికి పులిహోర, దద్దోజనం పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. వివిధ విభాగాల ద్వారా ఆలయానికి రూ.40 లక్షల ఆదాయం వచ్చినట్లు చైర్మన్ ఐవీ రోహిత్, ఈఓ రామచంద్ర మోహన్ తెలిపారు.


స్వామివారి వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు


స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులతో కిటకిటలాడుతున్న అన్నవరం రైల్వే స్టేషన్

'జయలక్ష్మి' ఆస్తుల అటాచ్‌మెంట్

జీఓ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

కాకినాడ రూరల్: డిపాజిటర్ల సొమ్ము కాజేసిన జయలక్ష్మి ఎంఏఎం కో ఆపరేటివ్ సొసైటీ గత పాలకవర్గం ఆస్తుల ఆటాచ్‌మెంట్ కొనసాగుతోంది. 2022లో బోర్డు తిప్పేసిన ఈ సొసైటీ చైర్మన్ రాయవరపు సీతారామాంజనేయులు, వైస్ చైర్మన్ విశాలక్ష్మి, కోశాధికారి డి.వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జయదేవ్ మణి, మరో ఆరుగురు డైరెక్టర్లపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే రూ.300 కోట్ల విలువైన ఆస్తులను ఆటాచ్ చేయగా వాటి సేల్ ఆర్డర్ కోసం న్యాయస్థానం తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. సిట్ అధికారులు కోరిన విధంగా మరో 110 ఆస్తులకు అటాచ్‌మెంట్ రావల్సి ఉండగా గురువారం రాష్ట్ర ప్రభుత్వం హోమ్ శాఖ ద్వారా 138 జీవో జారీ చేసింది. ఈ మేరకు సీఐడీ అడిషనల్ జనరల్ ఆఫ్ పోలీసు గత చైర్మన్ ఆర్ఎస్ఆర్ ఆంజనేయులుకు చెందిన ఎస్.అన్నవరంలోని ఏడు స్థిరాస్తులు సర్వే నంబరు 69లోని 101, 102, 103, 104, 105, 106, 107 ప్లాట్లలోని 1525.53చదరపు గజాలు, విశాలాక్షికి చెందిన సర్వే నంబరు 113/4లోని ప్లాట్ నంబరు 26లో 215.30 చదరపు గజాలు, ప్లాట్ నంబరు 25లో 228 చదరపు గజాల స్థలానికి అటాచ్‌మెంట్ ఇచ్చింది. ఆయా స్థలాలను సీఐడీ ఇప్పటికే సీజ్ చేయడంతో కోర్టు ద్వారా సేల్ ఆర్డర్ రావాల్సి ఉంది. జీఓ విడుదలపై జయలక్ష్మి సొసైటీ ప్రస్తుత చైర్మన్ గంగిరెడ్డి త్రినాథరావు స్పందిస్తూ మరికొన్ని ఆస్తుల అటాచ్‌మెంట్‌కు జీఓలు రావాల్సి ఉందన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank
రాజమండ్రి మెయిన్ II బ్రాంచ్ (13251)
ఇన్నీస్‌పేట, రాజమండ్రి, తూర్పుగోదావరి
జిల్లా-533101. ☎ 9440905136

రుణగ్రహీత / హామీదారు / తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

[illegible]

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సర్ఫేసి చట్టం, 2002 సెక్షన్ 13(8) క్రింద [illegible] 30 రోజుల ప్రకటన.

[illegible] రూ.13,37,53,621/- [illegible] 01-08-2023న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

[illegible] 01-01-2024 [illegible] 07-01-2024 [illegible]

[illegible] 01-08-2023 [illegible] రూ. 13,37,53,621/- [illegible]

తేది: 05-11-2024
ప్రదేశం: రాజమండ్రి
సం/- అధీకృత అధికారి
కెనరా బ్యాంక్